
చంద్రమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రఘునాథపల్లి, అక్టోబర్ 13 : మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుర్రాల లక్ష్మణ్ మాతృమూర్తి గుర్రాల చంద్రమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చంద్రమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమ్మ మృతి బాధాకరమన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, బండి కుమారస్వామి, నూనె ముంతల యాకస్వామి, తిప్పారపు రమ్య, తిప్పారపు మమత, పెద్దగొని రాజు బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, అక్టోబర్ 13: దేశాన్ని ఆరు దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్, పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలకులు రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. 'నేను మీ బిడ్డను.. మీ కష్టాలు, కన్నీళ్లు తెలిసిన వ్యక్తిని.. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలి..' అని ఆయన కోరారు. ఈ నెల 16న సీఎం కేసీఆర్ జనగామలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల స్థాయి సమావేశంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సమైక్య పాలనలో ఈ ప్రాంతం ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందో.. ఆలోచించాలని కోరారు. గతంలో వేలాది మంది ఉపాధి కోసం బీవండి, బొంబాయి, సూరత్ వంటి పొరుగు రాష్ట్రాల్లోని పట్టణాలకు వలస వెళ్లేవారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రానికి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడంతో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతులకు పంట పెట్టుబడికి బాధలు లేకుండానే ఎకరానికి రూ.5 వేలు సాయం అందిస్తున్నారని, రైతు బీమా పథకంలో రూ.5 లక్షలు ఇస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆయన తెపారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగొని హరితాసుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్ రెడ్డి, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగొని కిష్టయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు, సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, అమిరిశెట్టి వీరేందర్, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్ రెడ్డి, భూక్యా జుంలాల్ నాయక్, మండల నాయకులు తాళ్లపల్లి పోషయ్య, భూస యాదగిరి, మాల్యాల సుధీర్. అర్జుల సుధాకర్‌రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్ రెడ్డి, గోలి సతీశ్, బట్టు సురేందర్ రెడ్డి, అంకం రాజారాం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899. NT-310350

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Freelancers కావలెను. Cont: 8712379382, 9391665516. NT-318390

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901 NT-317970

**CHANGE OF NAME**

I, BHUKYA SHARADA, W/o. BHUKYA RAJA (New Name), previously called ANGOTH SHARADA, D/o. MOHANLAL (Old Name) and resident of bokkala thanda, vishwanadhapalli village, singareni (M), Dist. khammam, T.S, India and solemnly declare.

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**PLOT FOR SALE**

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసుల సోదాలు


జనగామలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 13 : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జనగామ పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అర్బన్ పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. శుక్రవారం అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సైలు జీ అరుణ్, సృజన్, మాదర్ల శ్వేత హనుమకొండ రోడ్డు మార్గంలో ఉన్న యశ్వంతాపూర్ వద్ద ఆర్టీసీ బస్సులతో పాటు కార్లు, జీపులు, టాటా ఏజ్, ఆటో వంటి ప్రతిఒక వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, ఇతరాత్రా బహుమతుల రవాణా అడ్డుకోవడానికి విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలెవరైనా ఈ సమయంలో తమ వెంట రూ.50 వేలకన్నా ఎక్కువ నగదును తీసుకెళ్లడానికి వీలు లేదని తెలిపారు. ఒక వేళా అత్యవసర సమయంలో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లాల్సి వస్తే తప్పకుండా ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. ట్యాక్సీలు, ఆటోలు నడుపుకునే వారు ప్రయాణికులు తమ వెంట ఏమి తీసుకొస్తున్నారనే విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. ఈ నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

## మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

దేవరుప్పుల, అక్టోబర్ 13: మండలంలోని గోప్యానాయక్ తండాలో ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఇప్ప పృథ్వీరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పృథ్వీరెడ్డితో పాటు మరో యువకుడు శుక్రవారం ఉదయం ధరావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గోప్యానాయక్ తండాకు వచ్చాడు. అక్కడ ఓ మహిళ చేయి పట్టుకుని లాక్కెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పృథ్వీరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు

## వాగులోకి జారిపడి యువకుడి మృతి


యాకన్న (ఫైల్)

కొడకండ్ల, అక్టోబర్ 13 : ప్రమాదవశాత్తు వాగులో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం కొరిపెల్లి గ్రామానికి చెందిన కొండ యాకన్న(24)తో పాటు ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులతో కలిసి కొడకండ్ల శివారులో గల బయ్యన్నవాగు వద్దకు శుక్రవారం ఉదయం వచ్చారు. యాకన్న వాగులో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందాడు. మృతుడి సోదరి కసరబోయిన మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## నెల రోజుల్లో రూ.51 లక్షల నగదు పట్టివేత

- రూ.2 లక్షల విలువైన మద్యం సీజ్
- స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాస్‌రావు వెల్లడి


ఎస్ శ్రీనివాస్‌రావు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 13 : ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే నెల రోజుల నుంచి పోలీసుల తనిఖీలు ముమ్మరం చేశామని, ఈ సందర్భంగా రూ.51 లక్షల నగదు, రూ.2 లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ ఎస్ శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. పై అధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ నుంచే వాహనాల తనిఖీ చేపట్టామని తెలిపారు. రూ.50 వేలకు మించి, ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళ్తున్న వారి నుంచి నగదు సీజ్ చేశామన్నారు. అధిక మొత్తంలో మద్యాన్ని తరలించడంతోపాటు, అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని సీజ్ చేశామని ఆయన వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.51,81,690 రూపాయల నగదును, రూ.2,38,840 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో రూ.7,45,650, రూ.1,19,756 విలువైన మద్యాన్ని సీజ్ చేశామన్నారు. చిల్పూర్ మండలంలో రూ.3 లక్షల నగదు, రూ.16,690 విలువైన 42 లీటర్ల మద్యం, రఘునాథపల్లి మండలంలో రూ.లక్షా ఐదు వేల నగదు, రూ.1,60,029 విలువైన 30 లీటర్ల మద్యం, లింగాలఘనపురం మండలంలో రూ.32 లక్షల నగదు, రూ.19,700 విలువైన 29 లీటర్ల మద్యం, ధర్మసాగర్ మండలంలో రూ.3 లక్షల 64 వేల నగదు, రూ.33,370 విలువైన 46 లీటర్ల మద్యం, వేలేర్ మండలంలో రూ.4,19,040 నగదు, రూ.11,840 విలువైన 15 లీటర్ల మద్యం, జఫర్‌గఢ్ మండలంలో రూ.65,100 నగదు, రూ.21,419 విలువైన 31 లీటర్ల మద్యం సీజ్ చేశామని ఏసీపీ తెలిపారు. ఎన్నికల నిబంధనలు పాటించకుండా నగదు, మద్యం తరలించి కేసుల పాలు కావొద్దని ఏసీపీ శ్రీనివాస్ రావు సూచించారు.

## బైక్‌పై నుంచి పడి ఒకరికి తీవ్రగాయాలు

బచ్చన్నపేట, అక్టోబర్ 13 : ద్విచక్రవాహనంపై నుంచి పడి ఒకరికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం సాయంత్రం స్థానిక పెట్రోలు బంక్ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తమ్మడపల్లికి చెందిన దొమ్మాట రవి మరో వ్యక్తి గుండని కిష్టయ్యతో కలిసి బైక్‌పై గురువారం తమ్మడపల్లి వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో పెట్రోలు బంక్ సమీపంలో బైక్ అదుపు తప్పడంతో ఇద్దరు కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన రవిని చికిత్స నిమిత్తం జనగామలోని దవాఖానకు తరలించారు.